16-12-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - అవినాశీ సర్జన్ నుండి ఏమీ దాచిపెట్టకూడదు, ఏదైనా ఆజ్ఞ ఉల్లంఘన జరిగినట్లయితే క్షమాపణ తీసుకోవాలి, లేదంటే భారము పెరిగిపోతూ ఉంటుంది, నిందకులుగా అవుతారు"

ప్రశ్న:- సత్యమైన సంపాదనకు ఆధారమేమిటి? ఉన్నతిలో విఘ్నాలు ఎందుకు కలుగుతాయి?

జవాబు:- సత్యమైన సంపాదనకు ఆధారము చదువు. ఒకవేళ చదువు సరిగ్గా లేకపోతే సత్యమైన సంపాదనను చేసుకోలేరు. ఎప్పుడైతే సాంగత్యము సరిగ్గా ఉండదో, అప్పుడే ఉన్నతిలో విఘ్నాలు కలుగుతాయి. మంచి సాంగత్యము తీరానికి చేరుస్తుంది, చెడు సాంగత్యము ముంచేస్తుంది అని కూడా అంటారు. సాంగత్యము చెడుగా ఉంటే చదువుకోరు, ఫెయిల్ అయిపోతారు. పరస్పర సాంగత్యమే పాతాళములోకి చేరుస్తుంది, అందుకే సాంగత్య దోషము నుండి పిల్లలైన మీరు ఎంతో సంభాళించుకోవాలి.

పాట:- నీవు ప్రేమ సాగరుడవు... (తూ ప్యార్ కా సాగర్ హై...)

ఓం శాంతి. పిల్లలు అనంతమైన తండ్రి మహిమను చేస్తారు. ఇది భక్తి మార్గపు మహిమ. సుపుత్రులైన పిల్లలైన మీరు ఇప్పుడు సమ్ముఖంగా తండ్రి మహిమను చేస్తారు. అనంతమైన తండ్రి వచ్చి మాకు జ్ఞానాన్ని ఇచ్చి స్వర్గాధిపతులుగా తయారుచేస్తున్నారు అని భావిస్తారు ఎందుకంటే వారే జ్ఞానసాగరుడు. భగవంతునిలో జ్ఞానం ఉంది, దానిని ఈశ్వరీయ జ్ఞానం అని అంటారు. పరమపిత పరమాత్మ జ్ఞానాన్ని ఇచ్చేవారు. ఎవరికి? పిల్లలకు. ఏ విధంగా మీ మమ్మాకు జ్ఞానదేవి అన్న పేరు ఉంది, మరి ఆ జగదాంబ జ్ఞానదేవి అన్నప్పుడు ఆమె పిల్లల్లో కూడా అదే జ్ఞానం ఉంటుంది. జ్ఞానదేవి అయిన సరస్వతికి భగవంతుడు జ్ఞానాన్ని ఇస్తారు. కానీ ఎవరి ద్వారా ఇస్తారు? ఇవి బాగా అర్థం చేసుకోవలసిన విషయాలు. జగదాంబ ఎవరు అనేది ప్రపంచానికి తెలియదు. జగదాంబ ఒక్కరే ఉంటారని పిల్లలకు తెలుసు. వారికి పేర్లు ఎన్నో పెట్టేసారు. ఈ సరస్వతి ప్రజాపిత బ్రహ్మాకు ముఖవంశావళి అని, ఆమెకు జ్ఞానాన్ని ఇచ్చేవారు గాడ్ ఫాదర్ అని మనుష్యులకు తెలియదు. సృష్టి చక్రము ఎలా తిరుగుతుంది - ఈ జ్ఞానాన్ని గాడ్ ఫాదర్ ఇస్తారు. తండ్రి పిల్లలకు జ్ఞానాన్ని ఇచ్చారు. సరస్వతికి ఎలా లభించింది? ఆమె తప్పకుండా ప్రజాపిత బ్రహ్మాకు ముఖవంశావళి కావున జ్ఞాన సాగరుడైన పరమపిత పరమాత్మ ఈ ముఖము ద్వారా సరస్వతికి జ్ఞానాన్ని ఇచ్చి ఉంటారు. అదే జ్ఞానాన్ని మళ్ళీ ఇతరులకు కూడా ఇచ్చి ఉంటారు. గాడ్ ఫాదర్ చదివిస్తున్నారు కావున తప్పకుండా గాడ్ ఫాదర్ పిల్లలు మాస్టర్ గాడ్ అయినట్లు కదా, అందుకే జ్ఞానదేవి అన్న పేరును పెట్టారు. తాము మరియు తమ మమ్మా జ్ఞానసాగరుని ద్వారా జ్ఞానాన్ని తీసుకుంటున్నామని పిల్లలకు తెలుసు, వారినే గీతా భగవానుడు అని అంటారు. భగవంతుడైతే ఒక్కరే. ఏ దేవతలు లేక మనుష్యులు భగవంతుడు కాలేరు. ఇప్పుడు వారు జ్ఞానదేవి కావున వారిలో ఏ జ్ఞానం ఉంటుంది? రాజయోగము యొక్క జ్ఞానము. ఈ సహజ రాజయోగము యొక్క జ్ఞానము ద్వారా జ్ఞానదేవి అయిన సరస్వతియే మళ్ళీ లక్ష్మీదేవిగా అవుతారు. జ్ఞానదేవికి మహిమ ఉన్నప్పుడు మరి తప్పకుండా పిల్లలకు కూడా ఉంటుంది. అందరూ ప్రజాపిత సంతానమే. మమ్మా సంతానము అని అనరు. వీరంతా ప్రజాపిత బ్రహ్మా ముఖకమలము యొక్క సంతానము. మీరంతా ఈశ్వరీయ సంతానముగా నిశ్చయము చేసుకుంటారు. ఈశ్వరుడైన తండ్రి అంటారు - నేను పిల్లల సమ్ముఖంలోకే వస్తాను, వారికే నేను తెలుసు. కావున జగదాంబ జ్ఞానదేవి. ఇది సహజ రాజయోగము యొక్క జ్ఞానము, అంతేకానీ శాస్త్రాల జ్ఞానము కాదు. భగవంతుడు వీరికి జ్ఞానాన్ని ఇచ్చారు కావున వీరు దేవిగా పిలవబడ్డారు. జగదాంబ తల్లి వంటివారు, మళ్ళీ మరుసటి జన్మలో ధనదేవిగా, లక్ష్మిగా అవుతారు, ఆమె నుండి మనుష్యులు ధనము యాచిస్తూ ఉంటారు. కావున తండ్రి ద్వారా జగదాంబకు రాజయోగము యొక్క వారసత్వం లభిస్తుందని నిరూపించబడుతుంది. ఆమెను జ్ఞానదేవి అని అంటారు. జ్ఞానము సంపాదనకు ఆధారము. ఇది సత్యమైన తండ్రి ద్వారా లభించే సత్యమైన సంపాదన. మీరు ఇప్పుడు నంబరువారు పురుషార్థానుసారంగా సత్యమైన సంపాదనను చేసుకుంటున్నారు. ఒకవేళ చదువును చదువుకోకపోతే వారికి సత్యమైన సంపాదన లభించదు. సాంగత్యము సరిగ్గా లేకపోతే చదువుకోలేరు, ఉన్నతి జరుగదు. సత్సాంగత్యము తీరానికి చేరుస్తుంది, చెడు సాంగత్యము ముంచేస్తుంది. సాంగత్యము చెడుగా ఉంటే, చదువుకోకపోతే ఫెయిలైపోయి చివరిలో కూర్చుని ఉండిపోతారు. దీనికి కారణమేమిటి అనేది టీచర్ కు తెలుస్తుంది, తండ్రికి తెలియదు. అయితే తాను తక్కువగా చదివాడు, తప్పకుండా చెడు సాంగత్యము ఉంది, ఆ కారణంగానే ఫెయిలవుతున్నాడు అన్నది మాత్రం తండ్రి తప్పకుండా అర్థం చేసుకుంటారు. ఒకవేళ పరస్పరం ప్రేమ ఏర్పడి, ఇరువురూ చదవకపోతే ఒకరినొకరు పాతాళానికి

చేరుస్తారు. వీరు చదవడం లేదు కావున వీరిని వేరు చేయాలి అని తండ్రి భావిస్తారు. చదువు లేకపోతే మనుష్యులను బుద్ధిహీనులు అని అంటారు. చదువుకుంటే వారిని వివేకవంతులు అని అంటారు. భగవంతుని మతమనుసారముగా నడవకపోతే వారిని సవతి పిల్లలు అని అంటారు. కానీ వారికి దాని అర్థం తెలియదు. ఎవరైనా చదవకపోతే పతితులుగా ఉన్నవారు పతితులుగానే ఉండిపోతారు, ఫెయిలైపోయి పారిపోతారు అని మీకు తెలుసు. తండ్రి అంటారు - ఓహో రావణా, నీవు నా పిల్లలను కూడా మింగేస్తున్నావే, నీవు ఎంత శక్తివంతుడవు. పిల్లలు సైతాను మతముపై నడవడం మొదలుపెడతారు. శ్రీమతంపై నడవరు. మీతో మీరు ప్రతిజ్ఞ చేసుకోవాలి - అడుగడుగునా మేము బాబా మతముపై నడుస్తాము. ఎవరైతే శ్రీమతంపై నడవరో వారిని అసురీ మతమువారు అని అంటారు. వీరు ఇంత ఉన్నత పదవిని పొందలేరు, ఎవరికీ అర్థం చేయించలేరు అని బాబాకు అర్థమవుతుంది, అందుకే రావణునికి వశమై ఉన్నారు అని అంటారు. బుద్ధి శుద్ధముగా అయ్యేందుకు అసలు యోగమే లేదు. బుద్ధియోగము కూడా కావాలి. ఈశ్వరీయ పిల్లల నడవడిక చాలా రాయల్ గా ఉండాలి. పుట్టడంతోనే వివేకవంతులైన రాజులుగా ఎవ్వరూ అవ్వలేరు. ఆ కారణంగానే బాబా అంటారు, శ్రీమతము ఆధారముగా 5 వికారాల రూపీ రావణునిపై విజయం పొందాలి. ఎవరైతే శ్రీమతముపై నడవరో, వారు అసురీ మతముపై ఉన్నారు అని బాబా అంటారు. అందులో మళ్ళీ కొందరు 5 శాతం శ్రీమతముపై నడుస్తారు, కొందరు 10 శాతం నడుస్తారు, ఆ లెక్క కూడా ఉంది.

జగదాంబ ఒక్కరే. జగదాంబ బ్రహ్మా ముఖ వంశావళి సరస్వతి, ఇది వారి పూర్తి పేరు. సరస్వతికే సితారను ఇస్తారు. వీరు జ్ఞానదేవి, తప్పకుండా వీరి సంతానము కూడా ఉంటారు. వాళ్ళకు కూడా తంబూరా కావాలి. చూడండి, వృక్షములో ఈ సరస్వతి కూర్చున్నారు, రాజయోగము నేర్చుకుంటున్నారు, తర్వాత వీరే వెళ్ళి లక్ష్మిగా, ధనదేవిగా అవుతారు. ఇందులో ఆరోగ్యము, సంపద, సంతోషము అన్నీ ఉన్నాయి. వీటిని పరమపిత పరమాత్మ తప్ప ఇంకెవ్వరూ ఇవ్వలేరు. వారే స్వర్గ స్థాపకుడైన తండ్రి. ఇప్పుడు చూడండి, మమ్మా సేవ చేస్తున్నారు. ఒకవేళ ఎక్కడైనా మమ్మాకు ఆహ్వానమును ఇస్తే ముందు మమ్మా కర్తవ్యాన్ని తెలుసుకోవాలి. ముందు - ఈమె ఎవరు అన్న జ్ఞానము కావాలి. ప్రపంచానికైతే ఇది తెలియదు. శ్రీకృష్ణునిపై నిందలు మోపబడ్డాయి అని అంటారు. కానీ అది జరుగదు, అసంభవము. అందరికన్నా ఎక్కువ నిందలు పొందేవారు శివబాబా, రెండవ నెంబరులో నిందలు పొందేవారు బ్రహ్మా. శ్రీకృష్ణుడు మరియు బ్రహ్మా. కానీ శ్రీకృష్ణుడిని నిందించలేరు. జ్ఞానదేవి అయిన సరస్వతి భవిష్యత్తులో రాధగా అవుతారు అని మనుష్యులకు తెలియదు. స్వయంవరం తర్వాత ధనదేవి అయిన లక్ష్మిగా అవుతారు. అందులో ఆరోగ్యము, సంపద, సంతోషము అన్నీ వచ్చేస్తాయి. మీకు అర్థం చేయించాలి అనే నషా ఎంతో కావాలి. మమ్మా ఎవరు అన్నది అర్థం చేయించాలి కదా. వీరు సరస్వతి, బ్రహ్మా పుత్రిక, ముఖవంశావళి. భారతవాసులకు ఏమీ తెలియదు, జ్ఞానమే లేదు. అంధశ్రద్ధ ఎంతగానో ఉంది. భారతవాసులు ఎంతో అంధశ్రద్ధలో ఉన్నారు. ఎవరిని పూజిస్తున్నారు అన్నది కూడా వారికి తెలియదు. క్రిస్టియన్లకు తమ క్రైస్టు గురించి తెలుసు. సిక్కులకు గురునానక్ సిక్కు ధర్మాన్ని స్థాపన చేసారు అని తెలుసు. అందరికీ తమ ధర్మస్థాపకుని గురించి తెలుసు. కేవలం భారతవాసులైన హిందువులకు తెలియదు. అంధశ్రద్ధతో పూజిస్తూ ఉంటారు, వారి కర్తవ్యాల గురించి ఏమీ తెలియదు. కల్పము యొక్క ఆయువును ఎక్కువగా చూపించిన కారణముగా ఏమీ అర్థం చేసుకోరు. ఇస్లాములు, బౌద్ధులు మొదలైనవారంతా తర్వాత వచ్చారు. వారికన్నా ముందు తప్పకుండా ఈ దేవతలు ఉంటారు. వారికి కూడా అంత సమయం ఉంటుంది. మిగిలిన ధర్మాలన్నింటికి అర్ధకల్పం పడుతుంది కావున ఈ ఒక్క ధర్మానికి కూడా అర్ధకల్పం ఇవ్వాల్సి ఉంటుంది. లక్షల సంవత్సరాలు అని అనలేరు. మీరు జగదాంబ మందిరానికి వెళ్ళి - ఈ జ్ఞానదేవికి ఈ జ్ఞానాన్ని ఎవరు ఇచ్చారు అనేది అర్థం చేయించండి. శ్రీకృష్ణుడు జగదాంబకు జ్ఞానాన్ని ఇచ్చారు అనైతే అనరు. కానీ ఇది కూడా ఎవరికైతే అభ్యాసము బాగా ఉంటుందో వారే అర్థం చేయించగలరు. కొందరికైతే దేహాభిమానం ఎంతగానో ఉంది. మిత్ర సంబంధీకులు మొదలైనవారు ఎవరో ఒకరు గుర్తుకొస్తూ ఉంటారు. తండ్రి అంటారు, ఇతరులను స్మృతి చేసినట్లయితే నా స్మృతిని మర్చిపోతారు. ఇతర సాంగత్యాలను తెంచి ఒక్కరితోనే సాంగత్యాన్ని జోడిస్తాము అని మీరు గానం చేస్తారు కూడా. వారు ఇప్పుడు ఇక్కడ కూర్చొని ఉన్నారు. బాబా, మేము మీ వారము, మీ మతముపై నడుస్తాము, మీ పేరును అప్రతిష్ఠపాలు చేసే పనులేమీ చేయము. చాలామంది పిల్లలు పేరును అప్రతిష్ఠపాలు చేసే పనులు చేస్తూ ఉంటారు. ఎవరైనా ఎప్పటివరకైతే అర్థం చేసుకోరో అప్పటివరకు నిందిస్తూ ఉంటారు. దాని వల్ల కూడా పేరైతే ప్రఖ్యాతమయింది. ఓహో ప్రభూ, నీ లీల అని అంటూ ఉంటారు. కానీ ఈ విషయాలను పిల్లలే అర్థం చేసుకోగలరు, ఇంకెవ్వరికీ ఇవి తెలియవు. తండ్రి అంటారు - పిల్లలూ, నేను నిష్కామ సేవను చేస్తాను, అపకారులకు కూడా ఉపకారము చేస్తాను, భారత్ నే బంగారు పిచ్చుకలా తయారుచేస్తాను. నేను నెంబర్ వన్ ఉపకారిని. కానీ మనుష్యులు నన్ను సర్వవ్యాపి అంటూ ఎంతగానో నిందిస్తారు. నేనైతే పిల్లలైన మీకు జ్ఞానాన్ని ఇస్తాను. ఈ జ్ఞాన యజ్ఞములో అసురీ సాంప్రదాయుల విఘ్నాలు ఎన్నో కలుగుతాయి.

ఏ పిల్లలైతే బాగా అర్థం చేసుకోరో వారి కారణంగానే చెత్త పడుతూ ఉంటుంది, వారే నిందలుపాలు చేస్తూ ఉంటారు అని తండ్రి అర్థం చేయిస్తున్నారు. కొందరు పిల్లలు చాలా మంచి సర్వీస్ చేస్తారు, కొందరు డిస్సర్వీస్ కూడా చేస్తారు. ఒకవైపు కొందరు కనస్ట్రక్షన్ చేస్తూ ఉంటే మరొకవైపు డిస్ట్రక్షన్ కూడా చేస్తూ ఉంటారు ఎందుకంటే జ్ఞానము లేదు. ఇక్కడ సూర్యవంశ, చంద్రవంశ రాజధాని స్థాపన అవుతోంది. ఎవరైతే పూర్తిగా అర్థం చేసుకోరో వారికి అర్థం చేయించాలి. దయ అయితే కలుగుతుంది కదా. తండ్రికి చెందినవారిగా అయిన తర్వాత వారసత్వం తీసుకోకపోతే వారు ఇక ఎందుకు పనికొస్తారు. తండ్రి లభించారు కావున పూర్తి పురుషార్థం చేసి వారసత్వం తీసుకోవాలి, శ్రీమతంపై నడవాలి. తండ్రికి నింద తీసుకొచ్చే పనులేవీ చేయకూడదు. కామ, క్రోధాదులు మహాశత్రువులని, ఇవి చెవును, ముక్కును పట్టుకుంటూ ఉంటాయని తండ్రికి తెలుసు. ఇదైతే జరుగుతుంది. వాటిని దాటి వేయాలి. కొందరైతే నామ-రూపాలలో చిక్కుకుపోతారు. పిల్లలందరూ ఒకే విధంగా ఉండరు. అయినా తండ్రి అప్రమత్తం చేస్తూ ఉంటారు - జాగ్రత్తగా ఉండండి. ఇటువంటి చేయకూడని పనులు చేసి నిందలుపాలు చేసినట్లయితే పదభ్రష్టులు అవుతారు. శక్తివంతునితో మాయ కూడా శక్తివంతంగా అయి పోరాడుతుంది. తండ్రిని స్మృతి చేస్తూ-చేస్తూ ఉండగా మాయ తుఫానులు ఎక్కడికో తీసుకువెళ్తాయి. కొంతమంది పిల్లలు సత్యము వినిపించరు, సలహా కూడా తీసుకోరు. అవినాశీ సర్జన్ నుండి ఏమీ దాచిపెట్టకూడదు. ఒకవేళ వారికి చెప్పకపోతే ఇంకా అశుద్ధంగా అయిపోతారు. బాబా అన్నీ తెలిసినవారు, వారంతా అర్థం చేసుకుంటారు అని భావించడం కాదు. మీరు ఏ ఆజ్ఞలనైతే ఉల్లంఘించారో, వాటిని వచ్చి వినిపించండి - శివబాబా, నా ద్వారా ఈ పొరపాటు జరిగింది, క్షమాపణ కోరుకుంటున్నాను. క్షమాపణలు తీసుకోకపోతే పొరపాట్లు జరుగుతూ ఉంటాయి అనగా మీ తలపై పాపాలను పెంచుకుంటూ ఉంటారు. తండ్రి అయితే అర్థం చేయిస్తారు - కల్పకల్పాంతరాల కొరకు పదవిని భ్రష్టం చేసుకోకండి. ఒకవేళ ఇప్పుడు ఉన్నత పదవిని తయారుచేసుకోకపోతే ఇక కల్పకల్పాంతరాలు అదే పరిస్థితి ఏర్పడుతుంది. ఇది జ్ఞానము. కల్పక్రితము వలె రాజ్యస్థాపన జరుగుతోందని బాబాకు తెలుసు. బాప్ దాదా ఎక్కువగా అర్థం చేసుకోగలరు. ఏంతైనా ఇతను ప్రియమైన సంతానము. మాతల మహిమను పెంచాలి, మాతలను ముందు ఉంచడం జరుగుతుంది. వారిని ముందుకు తీసుకురండి అని గోపులకు అర్థం చేయిస్తారు. గోపులు కూడా చాలా సేవ చేయవచ్చు. ఉన్నతోన్నతమైనవారు ఈ భగవంతుడు, ఆ తర్వాత త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, శంకరులు అని చిత్రాలు తీసుకొని అర్థం చేయించండి. ఆ ముగ్గురిలో కూడా ఉన్నతమైనవారు ఎవరు? వారి పేరేమిటి? అని అడిగితే, అందరూ ప్రజాపిత బ్రహ్మ అనే అంటారు, వారి ద్వారానే వారసత్వం లభిస్తుంది. శంకరుడిని లేక విష్ణువును తండ్రి అని అనరు. వారి నుండి వారసత్వమేమీ లభించదు. ప్రజాపిత బ్రహ్మ అని వీరిని అంటారు, వీరి ద్వారా ఏ వారసత్వం లభిస్తుంది? బ్రహ్మ శివబాబా సంతానము. శివబాబా జ్ఞానసాగరుడు, స్వర్గ స్థాపకుడు. మరి తప్పకుండా స్వర్గము కొరకు శిక్షణ లభిస్తుంది. ఇది రాజయోగము కొరకు ఇచ్చే మతము. బ్రహ్మ ద్వారా తండ్రి శ్రీమతాన్ని ఇస్తారు. ఇది దేవతలుగా తయారయ్యేందుకు ఉంది. బ్రహ్మకుమారి నుండి శ్రీలక్ష్మిగా, ధనదేవిగా అవుతారు. వీరు బ్రాహ్మణులు, వారు దేవీ-దేవతలు. నిరాకార ప్రపంచంలో అన్నీ ఆత్మలే ఉంటాయి. పిల్లలకు ఎంతో అర్థం చేయిస్తారు కానీ అర్థం చేసుకునేవారే అర్థం చేసుకోగలరు. మనుష్యులైతే అంధశ్రద్ధతో సన్యాసులకు, గురువులకు అనుచరులుగా అవుతారు. వారి ద్వారా ఏమి లభిస్తుంది అన్నది కూడా తెలియదు. టీచర్ కైతే కనీసం పదవి లభిస్తుంది అని అయినా తెలుసు, కానీ ఎవరికైతే అనుచరులుగా అవుతారో వారి ద్వారా ఏ ప్రాప్తి లభిస్తుంది అన్నది ఏమీ తెలియదు. ఇది అంధశ్రద్ధ, అనుచరులుగానైతే లేనే లేరు. వారూ అలా తయారుచేయరు, అలాగే మీరూ వారిలా తయారవ్వరు. లక్ష్యము-ఉద్దేశ్యము ఏమిటి అన్నది కూడా ఏమీ తెలియదు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పితల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సాంగత్య దోషము నుండి సదా రక్షించబడి ఉండాలి. సత్యమైన చదువును చదువుకొని సత్యమైన సంపాదన యొక్క స్టాక్ ను జమ చేసుకోవాలి.

2. అడుగడుగునా బాబా శ్రీమతముపై నడుస్తాము - మీతో మీరు ఈ ప్రతిజ్ఞను చేసుకోవాలి.

వరదానము:- ఫిర్యాదుల ఫైళ్లు అన్నింటినీ సమాప్తం చేసి ఫైన్ గా అయ్యే కర్మయోగీ భవ

ఏ విధంగా ఆత్మ మరియు శరీరము కంబైండ్ గా ఉన్నప్పుడే జీవితము ఉంటుందో, అలా కర్మ మరియు

యోగము కంబైండ్ గా ఉండాలి. 2-3 గంటలు యోగాన్ని జోడించే యోగీగా కాదు, యోగీ జీవితం కలవారిగా అవ్వాలి. అటువంటివారి యోగము స్వతహాగా మరియు సహజముగా ఉంటుంది. అసలు కష్టపడేందుకు వారి యోగము తెగిపోనే తెగిపోదు. వారికి ఎటువంటి ఫిర్యాదు చేయవలసిన అవసరం ఉండదు. స్మృతిలో ఉండడం ద్వారా అన్ని కార్యాలు స్వతహాగా సఫలమైపోతాయి. ఫైన్ గా అయ్యేవారి అన్ని ఫైళ్ళు సమాప్తమైపోతాయి ఎందుకంటే యోగీ జీవితము సర్వ ప్రాప్తుల జీవితము.

స్లోగన్**:-** అన్ని వేళలా చేయించేవారైన తండ్రి గుర్తున్నట్లయితే నిరంతర యోగిగా అవుతారు.